కదిరి ఆలయ సమాచారం

కదిరి, న్యూస్‌టుడే: ఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో నేడు ఉదయం 6 నుంచి 6.45 గంటల వరకు స్వామివారి సాధారణ దర్శనం ఉంటుంది. 7 నుంచి 9 గంటల వరకు అభిషేక, స్వర్ణకవచ సేవలు. 9 నుంచి 1.30 గంటలకు వరకు, తిరిగి సాయంత్రం 5 నుంచి రాత్రి 8.30 గంటల వరకు భక్తులకు స్వామివారి సర్వదర్శనం ఉంటుంది. రాత్రి 7.30 గంటలకు స్వామివారికి వెండిరథ ప్రాకారోత్సవం నిర్వహించనున్నారు.

EENADU eClassifieds

EDUCATION

DMLT 2 సంవత్సరముల కోర్సునకు అడ్మిషన్లు జరుగుచున్నవి. Q: ఇంటర్ పాస్ (ఏగ్రూప్ అయిన) అర్హులైనవారికి స్కాలర్‌షిప్ కలదు. # Seeds కాలేజ్, ATP. 9100494926.

REAL ESTATE

హిందూపురంలో అద్భుతంగా డెవలప్ చేసిన వెంచర్‌లో 38 లక్షలకే డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు మరియు ఓపెన్ ప్లాట్స్ కలవు. KVR Realty @ 6281824204

JOBS

ప్రముఖ పాఠశాలలో అడ్మిషన్ ఆధారంగా పనిచేయుటకు P.R.O.లు మరియు Male Wardens కావలెను. హాస్టల్ వసతి ఇవ్వబడును. Ph: 9966025863, 62.

ప్రముఖ ప్రైవేట్ సంస్థ యందు సివిల్ ఇంజనీర్, అకౌంటెంట్, రిసెప్షనిస్ట్, ఆఫీస్‌బాయ్ అర్జెంటుగా కావలెను. సెల్: 8500242049

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ కంపెనీ నందు రికవరీ మరియు లీగల్ ఆఫీసర్స్‌గా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువకులు కావలెను. అర్హతలు: ఇంటర్మీడియట్ (లేక) ఏదైన డిగ్రీ. వయస్సు 30 సంవత్సరాలలోపు. టూ వీలర్ తప్పనిసరి. బ్రాంచులు కదిరి: 9000418548, హిందూపురం: 8088799425, ధర్మవరం: 7842768361, రాయదుర్గం: 7842768361.

ఒక్లాండ్ బయోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన ఆఫీస్ అసిస్టెంట్స్, హెల్పర్స్ కావలెను. సంప్రదించండి సెల్ నెం. 9491372721,9666677445

శ్రీ లక్ష్మీ ప్లాస్టిక్స్ కమలానగర్ నందు పనిచేయుటకు సేల్స్‌మేన్స్ కావలెను. జీతం: 8000 నుండి 9000 వరకు. సంప్రదించండి: 9441111042, 9440823973

శ్రీ వెంకటేశ్వర ఫైనాన్స్ అనంతపూర్ బ్రాంచ్‌లో టీమ్ లీడర్స్, కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్, బిజినెస్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అనంతపూర్ టౌన్ వారికి మాత్రమే. ✆ 7680902219, 9989866066

నటీనటులకు, గాయకులకు, వాయిద్య కారులకు అవకాశం. ఉచిత శిక్షణ, ఉచిత వసతి, పారితోషికం. హైదరాబాద్‌లో నాటకం వేయడానికి. ఫోన్: 9676116243.

FACULTY/ TEACHERS

Smartkidz School is looking for experienced female teachers fluent in English for Maths, Science & PET for Primary Classes. Contact: 9550334477

Vivekananda School Teachers Wanted IIT-JEE Maths 6-10 upto 45K, Social 6-10 upto 40K, English & EVS 1-5 upto 30K. Free Food & Stay ✆ 8309470945, 8919321523 Pulivendula

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారులు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించు సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఈ లైన్ ప్రకటన రూ. 395/- మాత్రమే

తక్కువ ఖర్చుతో... ప్రతిరోజు క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి... అధిక స్పందనలు పొందండి. వాహనాల అమ్మకం... ఉద్యోగాల భర్తీ... ఇళ్లు, ఫ్లాట్లు, స్థలాల అమ్మకాలు, కొనుగోళ్లు... ఇళ్లు, షాపులు, ఫ్లాట్లు అద్దెకు మరియు అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు...

వివరాలకు: 8008709784

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

జనపనార.. ఉపాధి ధార

మహిళలకు సంచుల తయారీపై ఉచిత శిక్షణ



జనపనార బ్యాగుల తయారీలో నిమగ్నమైన మహిళలు / తయారుచేసిన ఉత్పత్తులు

గోరంట్ల, న్యూస్‌టుడే: మహిళలు, సంప్రదాయ వ్యాపారాలు, ఉపాధి అవకాశాల నుంచి ఆధునిక సాంకేతిక బాటలో పయనించడానికి వినూత్న మార్గాలు ఎంపిక చేసుకుంటున్నారు. గోరంట్ల మండలంలో అలాంటి వారిని ప్రోత్సహిస్తూ స్వావలంబన దిశగా ముందుకెళ్లేవిధంగా చేయూత నివ్వడానికి పుట్టపర్తి సత్యసాయి సేవాసమితి, కెనరాబ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ సంయుక్తంగా ముందుకొచ్చాయి. స్థానిక సత్యసాయి సేవాసదనంలో జనపనార సంచులు, కుట్టు, కంప్యూటర్, చేనేత రంగాల్లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందిపుచ్చుకునే విధంగా శిక్షణ ఇస్తున్నారు. ఇందుకోసం కరీంనగర్, నెల్లూరు జిల్లా నుంచి నైపుణ్యం కలిగిన శిక్షకులు వచ్చారు.

● మొదటిబ్యాచ్‌లో 35 మంది మహిళలకు జనపనార బ్యాగుల తయారీపై శిక్షణ ప్రారంభించారు. ప్రతిరోజూ ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5 వరకు ఉచితంగా శిక్షణ, మధ్యాహ్న భోజన వసతి కల్పిస్తున్నారు.

పలు అంశాలపై మెలకువలు..

తయారుచేసిన ఉత్పత్తుల మార్కెటింగ్, వ్యాపార మెలకువలు, ఈరంగంలో ఎలా రాణించాలి, ఆత్మవిశ్వాసం పెంచుకోవడం, సమస్యలు ఎదుర్కోవడం తదితర అంశాలపై గంటపాటు తరగతులు నిర్వహించి, పరీక్ష ద్వారా సామర్థ్యాలను పరీక్షిస్తున్నారు. అనంతరం మిషన్లపై జనపనార బ్యాగుల తయారీ నేర్పించడం చేస్తున్నారు.

ఎన్నిరోజులంటే.. కేవలం 14 రోజుల్లో పూర్తిస్థాయిలో శిక్షణ ఇచ్చి ధ్రువీకరణ పత్రాలు అందజేసే విధంగా కార్యక్రమాన్ని రూపకల్పన చేశారు.

ఆత్మవిశ్వాసం పెరిగింది



నా భర్త పంచాయతీలో మోటారు మెకానిక్. ఇద్దరు ఆడపిల్లలు ఎంబీఏ, బీటెక్ చదువుతున్నారు. గతంలో సత్యసాయి సేవాసమితి వారు కుట్టుమిషన్ ఇచ్చారు. ఇప్పుడు జనపనార ఉత్పత్తుల తయారీపై శిక్షణ ఇస్తున్నారు. స్వయం ఉపాధి పొందవచ్చని ఆత్మవిశ్వాసం పెరిగింది.

- నాగరత్నమ్మ, గోరంట్ల

ఆర్థిక పురోగతి సాధించాలని..



ఒక మహిళ ఆర్థికంగా పురోగతి సాధిస్తే ఆ కుటుంబం, తద్వారా పిల్లలు అన్నిరంగాల్లో ముందుకెళ్తారు. దీంతో సత్యసాయి సేవాసమితి వారిని సంప్రదించి వివిధ రంగాల్లో మహిళలకు శిక్షణ ఇవ్వడానికి ఏర్పాట్లు చేశాం. ఇక్కడ నిరంతర ప్రక్రియగా కొనసాగిస్తాం.

- విజయలక్ష్మి, సత్యసాయి సేవాసమితి జిల్లా సమన్వయకర్త

SHRIRAM Finance **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032. & బ్రాంచి ఆఫీస్ చిరునామా: డి.నెం. 25/644-11-4, పెనుకొండ రోడ్, పార్థసారథి నగర్, ధర్మవరం, శ్రీ సత్యసాయి జిల్లా-515671.

డిమాండ్ ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ ప్రకటన

మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ గా పిలువబడేది, ఎన్.సి.ఎల్.టి బెంచ్-II, చెన్నై, తేది: 09-11-2022 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో విలీనమైనది మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌గా మార్చబడినది) మరియు ఆ తర్వాత (30-11-2022 తేది నాటి కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వశాఖ లేఖ) ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొందిన మేము కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిష్టర్డ్ కంపెనీ అయి ఉన్నాము. మరియు శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 వద్ద రిజిస్టర్డ్ ఆఫీస్ కలిగియున్నది. మరియు బ్రాంచి ఆఫీస్ చిరునామా: **డి.నెం. 25/644-11-4, పెనుకొండ రోడ్, పార్థసారథి నగర్, ధర్మవరం, శ్రీ సత్యసాయి జిల్లా-515671** లో మరియు నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ బిజినెస్ నడుపుటకు ఆర్.బి.ఐ వద్ద కూడా రిజిష్టరై ఉన్నము.

ఋణగ్రహీతలు / సహ-ఋణగ్రహీతలు / హామీదార్లు / దిగువ తెలుపబడిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ నుండి ఆర్థిక సహాయాన్ని వినియోగించుకున్నారు. ఆర్థిక సహాయాన్ని వినియోగించుకొన్నప్పటికీ, గడువు తేదిల ప్రకారం వడ్డీ మరియు అసలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో అనేక సార్లు ఋణగ్రహీతలు / హామీదార్లు విఫలమైనారని మేము తెలియజేస్తున్నాము. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 క్రింద & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 3తో చదువబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ అధీకృత అధికారి సదరు ఖాతాను నిరర్థక ఆస్తిగా వర్గీకరించారు. నోటీసులు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా చెల్లింపు తేది వరకు నోటీసులో తెలిపిన మొత్తం పై కాంట్రాక్చువల్ రేటున తదుపరి వడ్డీతో పాటు నోటీసులో తెలిపిన మొత్తం మరియు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, ఛార్జీలు వగైరాలను చెల్లించవల్సిందిగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు / హామీదార్లు / తనఖాదారులను కోరుతూ సర్ఫేసి చట్టం 2002లోని 13(2) క్రింద ఇందులో తెలిపిన సంబంధిత తేదిలలో డిమాండ్ నోటీసులు జారీ చేశారు.

చివరగా తెలిసిన వారి చిరునామాలోని వారికి జారీ చేయబడిన నోటీసులు అందకేయబడకుండ తిరిగి వచ్చినందుకు సదరు విషయం గురించి బహిరంగ ప్రకటన రూపంలో వారికి సమాచారం ఇవ్వడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించు సమయానికి సంబంధిత చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలను గమనించవల్సిందిగా ఋణగ్రహీతలకు విజ్ఞప్తి.

ఋణగ్రహీత(లు)/ సహ ఋణగ్రహీత(లు) / హామీదారు(లు) పేర్లు:

1. **కోటిరెడ్డి స్వర్ణలత,** తండ్రి: కోటిరెడ్డి గారి నాగి రెడ్డి, నివాసం: డి.నెం. 31-452, రామ్ నగర్, ధర్మవరం, అనంతపూర్ జిల్లా-515671. వ్యాపారం: ట్రెండ్స్ స్వర్ణ కలెక్షన్స్
2. **కోటిరెడ్డి గారి నాగి రెడ్డి,** తండ్రి: కోటిరెడ్డి గారి బుద్దా రెడ్డి, నివాసం: డి.నెం. 31-452, రామ్ నగర్, ధర్మవరం, అనంతపూర్ జిల్లా-515671.
3. **జిల్లు యెర్రిస్వామి,** తండ్రి: కోటన్న, నివాసం: డి.నెం. 8-863, రుద్రంపేట, కక్కలపల్లి (రూరల్), అనంతపూర్ టౌన్ & జిల్లా-515001.

ఎన్.పి.ఎ తేదీ: 07-08-2025

డిమాండ్ నోటీసు తేదీ: 23-01-2026

ఋణం మొత్తం: రూ. 25,00,000/- (అక్షరాల ఇరవై ఐదు లక్షల రూపాయలు మాత్రమే)

బకాయి మొత్తం: 23-01-2026 నాటికి రూ. 31,13,601.56/- [illegible]

ఎంటర్‌ప్రైజ్ ఫైనాన్స్ లోన్ అగ్రిమెంట్ నెం. DHVR1TF2410260002

స్థిరాస్తి షెడ్యూల్

ఐటమ్ నెం. 1: డాక్యుమెంట్ నెం. 8024/2024 కింద ఉన్న ఆస్తి: అనంతపూర్ జిల్లా, అనంతపూర్ సబ్ జిల్లా, రాచనపల్లి గ్రామ పంచాయతీ మరియు గ్రామ ఖాతాలు, సర్వే డ్రై సర్వే నెం. 28/1 లో మొత్తం విస్తీర్ణం ఎకరా 3.0.20 సెంట్లు మరియు దానిలో ఎకరా 8.00 సెంట్లు విస్తీర్ణం మరియు దానిలో ఎకరా 4.00 సెంట్లు విస్తీర్ణం మరియు దానిలో ఎకరా 0.10 సెంట్లు గల ప్లాట్ నెం. 4 ఖాళీ స్థలం. **హద్దులు: తూర్పు:** ప్లాట్ నెం. 3, **పడమర:** ప్లాట్ నెం. 5, **ఉత్తరం:** అనంతపూర్ నుండి బళ్లారి మెయిన్ రోడ్, **దక్షిణం:** ప్లాట్ నెం. 7. పై హద్దుల లోపల కొలతలు తూర్పు నుండి పడమరకు 50 అడుగులు లేదా 15.25 మీటర్లు మరియు ఉత్తరం నుండి దక్షిణానికి 87 అడుగులు లేదా 26.53 మీటర్లు మొత్తం విస్తీర్ణం 483.33 చదరపు గజాల ఖాళీ స్థలం మాత్రమే.

ఐటమ్ నెం. 2: డాక్యుమెంట్ నెం. 8025/2024 కింద ఉన్న ఆస్తి: అనంతపూర్ జిల్లా, అనంతపూర్ సబ్ జిల్లా, రాచనపల్లి గ్రామ పంచాయతీ మరియు గ్రామ ఖాతాలు, సర్వే డ్రై సర్వే నెం. 28/1 లో మొత్తం విస్తీర్ణం ఎకరా 3.0.20 సెంట్లు మరియు దానిలో ఎకరా 8.00 సెంట్లు విస్తీర్ణం మరియు దానిలో ఎకరా 4.00 సెంట్లు విస్తీర్ణం మరియు దానిలో ఎకరా 0.10 సెంట్లు గల ప్లాట్ నెం. 3 ఖాళీ స్థలం. **హద్దులు: తూర్పు:** ప్లాట్ నెం. 2, **పడమర:** ప్లాట్ నెం. 4, **ఉత్తరం:** అనంతపూర్ నుండి బళ్లారి మెయిన్ రోడ్, **దక్షిణం:** ప్లాట్ నెం. 8. పై హద్దుల లోపల కొలతలు తూర్పు నుండి పడమరకు 50 అడుగులు లేదా 15.25 మీటర్లు మరియు ఉత్తరం నుండి దక్షిణానికి 87 అడుగులు లేదా 26.53 మీటర్లు మొత్తం విస్తీర్ణం 483.33 చదరపు గజాల ఖాళీ స్థలం మాత్రమే.

పైన పేర్కొన్న పరిస్థితులలో ఈ నోటీసు ప్రచురించబడిన తేది నుండి 60 రోజులలోగా భవిష్యత్తు వడ్డీ మరియు వర్తించు ఛార్జీలతో పాటు పైన పేర్కొన్న విధంగా చెల్లించవలసిన మిగులు బకాయి మొత్తాలను చెల్లించవలసిందిగా పైన తెలిపిన ఋణగ్రహీతలు / సహ-ఋణగ్రహీతలు మరియు / లేదా వారి హామీదార్లు (వర్తించునప్పుడు) కు ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది. ఆ విధంగా చేయుటలో విఫలమైతే ఈ నోటీసు తేది నుండి 60 రోజులు ముగిసిన తరువాత సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(4) మరియు దాని క్రింద వర్తించే రూల్స్ క్రింద ఋణగ్రహీతలు మరియు తనఖా పెట్టిన వ్యక్తుల సెక్యూర్డ్ ఆస్తుల స్వాధీనం చేసుకొనుటతో సహా సెక్యూర్డ్ ఆస్తుల పైన తదుపరి చర్యలు చేపట్టబడును. సదరు చట్టంలోని సెక్షన్ 13(13) క్రింద ఏ ఋణగ్రహీత సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ముందస్తు వ్రాతపూర్వక సమ్మతి లేకుండా పొందకుండా నోటీసులో రిఫర్ చేసిన అతని సెక్యూర్డ్ ఆస్తులు వేటిని అమ్మకం, లీజు ఇతరత్రా బదిలీ చేయరాదని గమనించవలెను.

అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

ప్రదేశం: ధర్మవరం

SBI **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, 3వ అంతస్తు, లెఫ్ని మేడమీద, సూర్యప్రకాష్ స్క్వేర్, గురునానక్ నగర్ రోడ్డు, ఎన్.టి.ఆర్.జిల్లా, విజయవాడ - 520008. ఆంధ్రప్రదేశ్. ఫోన్ :0866-2546922

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ కె.యస్.హెచ్.శాస్త్రి (చీఫ్ మేనేజర్), మొబైల్ నెం. : 89784 80704

వాహనము తనిఖీ కొరకు : 99204 59242

ఇ-వేలం ద్వారా వాహనములు అమ్మకం (హైపోథికేషన్)

ఈ దిగువ ఉదహరించిన ఋణగ్రహీత వాహనముల కొనుగోలు కొరకు ఋణసౌకర్యము వినియోగించుకున్నారు. ఋణగ్రహీత ఋణము యొక్క వాయిదాలు చెల్లించుటలో విఫలమైనారు. కావున బ్యాంకు వారిచే సదరు వాహనములు జప్తు చేయబడి ఆన్‌లైన్ వేలం ద్వారా వేలం వేయుటకు ఈ దిగువ తేదీన నిర్ణయించటమైనది.

ఋణగ్రహీత(ల) పేరు : **శ్రీమతి కదిరి మల్లేశ్వరి,** భర్త : కె. నారాయణ (లేటు), డి.నెం.10-1098-500-42ఎ, నిజాం వలీ కాలనీ, కదిరి, శ్రీ సత్యసాయి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 515591.

వ.సం.	రిజిస్ట్రేషన్ నెం.	కంపెనీ / ఫ్యూయల్ / కలర్	మోడల్	రిజర్వు ధర	ధరావత్తు
1	AP 39 UL 6197	ASHOK LEYLAND / WHITE BLUE GOLD / DIESEL / BUS/ STAGE CARRIAGES /	NOV-2022	Rs. 12,00,000/-	Rs. 1,20,000/-

వాహనములు తనిఖీ చేయు ప్రదేశం: మెస్సర్స్ రాయలసీమ ఎంటర్‌ప్రైజెస్ (పార్కింగ్ యార్డు), కళ్యాణదుర్గం రోడ్డు, కూరుగుంట.

ఇ-వేలం తేది మరియు సమయం : 11-06-2026 ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 02.00 గం॥ల వరకు

బిడ్స్ సమర్పించుటకు ఆఖరు తేది మరియు సమయం : 10-06-2026 సా॥ 04.00 గం॥లకు

బిడ్ పెంపుదల : బిడ్డర్స్ వారి ఆఫర్ ధరలను రూ.10,000/-లతో గుణింపులో హెచ్చించవలెను.

నియమ నిబంధనలు : 1) వాహనములను "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" అను పద్ధతిలో వేలం వేయబడును. 2) రిజర్వు ధరకన్నా తక్కువ ధరకు వాహనములు అమ్మబడవు. 3) విజయవంతమైన పాటదారుడు [illegible] www.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices [illegible] baanknet.com/eauction-psb/bidder-registration [illegible] 8291220220 [illegible] M/s. PSB Alliance [illegible]

తేది : 01-06-2026, ప్రదేశం : విజయవాడ — సం/- అధీకృత అధికారి, SBI, SARB, విజయవాడ

పది సప్లిమెంటరీ పరీక్షకు 550 మంది గైర్హాజరు

కొత్తచెరువు: జిల్లాలోని 23 పరీక్షా కేంద్రాల్లో పది సప్లిమెంటరీ పరీక్షకు 550 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు డీఈవో క్రిష్టప్ప, ఏడీ లాజర్ తెలిపారు. సోమవారం జరిగిన బయలాజికల్ సైన్స్ పరీక్షకు 2794 మందికి గాను 2247 మంది రెగ్యులర్ విద్యార్థులు హాజరుకాగా 547 మంది గైర్హాజరయ్యారు. అలాగే ఓపెన్ స్కూల్ పరీక్షకు 15 మందిలో 12 మంది హాజరుకాగా ముగ్గురు గైర్హాజరయ్యారు. జిల్లాలోని 20 పరీక్షా కేంద్రాలను స్క్వాడ్ బృందాలు తనిఖీ చేసినట్లు డీఈవో తెలిపారు.

ఇంటర్మీడియట్ పరీక్షకు 920 మంది హాజరు

కొత్తచెరువు, న్యూస్‌టుడే: జిల్లాలోని 32 పరీక్షా కేంద్రాల్లో ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షకు 920 మంది విద్యార్థులు హాజరైనట్లు డీఐఈవో చెన్నకేశవ ప్రసాద్ తెలిపారు. సోమవారం ప్రథమ ఇంటర్ విద్యార్థులకు సివిక్స్ పరీక్ష జరిగింది. ఉదయం ప్రథమ ఇంటర్ విద్యార్థులు 1001 మందిలో 920 మంది హాజరవగా 81 మంది గైర్హాజరయ్యారు.

మల్బరీ సాగు.. లాభాలు పట్టు

కళ్యాణదుర్గం గ్రామీణం, కుందుర్పి, న్యూస్‌టుడే: కుందుర్పి మండలం ఎనుములదొడ్డి గ్రామానికి చెందిన రైతు మల్లికార్జున పట్టు పురుగుల పెంపకంతో మంచి లాభాలు ఆర్జిస్తున్నారు. తనకున్న ఐదెకరాల వ్యవసాయ క్షేత్రంలో ఇరవై ఏళ్ల నుంచి మల్బరీ పంటతోపాటు పట్టు పురుగుల పెంపకం చేపడుతున్నారు. కొంత స్థలంలో కేంద్ర ప్రభుత్వ రాయితీతోపాటు తన సొంత ఖర్చులతో చాకీ సెంటర్ ఏర్పాటు చేసుకున్నారు. అందులో ఒక్కో విడతకు 350 వరకు పట్టు పురుగులను పెంచుతున్నారు. వాటికి రోజూ రెండుసార్లు మల్బరీ ఆకు వేస్తారు. 16 రోజులకు అవి పెరిగి గూళ్లు అల్లుకుంటాయి. అలా 45 రోజుల పాటు పెంపకం చేస్తారు. అందుకు రూ.లక్ష వరకు పెట్టుబడి పెడుతున్నారు. 100 గుడ్లకు 90 కిలోల చొప్పున 350 గుడ్లకు 320 కిలోల దిగుబడి వస్తుంది. ధర్మవరం, హిందూపురం మార్కెట్లకు తీసుకెళ్లి కిలో రూ.650 ప్రకారం విక్రయిస్తున్నారు. ఈలెక్కన రూ.2.08 లక్షల ఆదాయం వస్తుందని రైతు చెబుతున్నారు.



పట్టు పురుగులు



మల్లికార్జున

గుడ్ల విక్రయాలు..

రైతు మల్లికార్జున పట్టు గుడ్లను పెంచి రైతులకు విక్రయిస్తూ రాబడి పొందుతున్నారు. పెనుకొండ, కర్ణాటకలోని మైసూర్, బెంగళూరు, హోసూరు నుంచి పట్టు గుడ్లు కొనుగోలు చేసి తెస్తారు. 100 గుడ్లకు రూ.1,300 వెచ్చిస్తున్నారు. చాకీ కేంద్రంలో గుడ్లు 8 రోజుల అనంతరం రెండో జ్వరం తరువాత నాణ్యమైన పురుగులు ఏర్పడతాయి. వాటిని రైతులకు 100 గుడ్లు రూ.4,500 ప్రకారం విక్రయిస్తున్నారు.

● ఐదెకరాల్లో వీ-1రకం మల్బరీ సాగు చేస్తున్నారు. కళ్యాణదుర్గంలోని పట్టుపరిశ్రమ శాఖ కార్యాలయంలో ఒక్కో మొక్కను రూ.2 చొప్పున 15 వేల మొక్కలు కొనుగోలు చేశారు. దుక్కి, ఎరువులు, కూలీలు తదితరాలకు రూ.50 వేలు పెట్టుబడి అవుతోంది. మొదటి దశ నాలుగు నెలల్లో పంట కాలం ఉంటుంది. మిగిలిన దశ 45 రోజులకే పంట చేతికొస్తుంది. 10-14 సంవత్సరాల పాటు పంట కాలం ఉంటుంది.

పట్టుగూళ్ల పెంపకంతో ఊరట

- మల్లికార్జున, రైతు

గతంలో టమాటా, వేరుసెనగ, బొప్పాయి పంటలు సాగు చేసి నష్టపోయాను. గ్రామానికి చెందిన పలువురు రైతుల సలహాలు, సూచనలతో పట్టుగూళ్ల పెంపకం చేస్తున్నా. నెలకు 8 పంటలు రాగా ఒక్కో పంటకు పెట్టుబడి పోను రూ.లక్ష మిగులుతుంది. వచ్చిన లాభాలతో పిల్లలను చదివిస్తూ, కుటుంబాన్ని పోషించుకుంటున్నా. నాతోపాటు 10 మందికి ఉపాధి కల్పిస్తున్నా. పట్టుగూళ్ల పెంపకంతో ఊరట కలుగుతుంది.

రైతేరాజు

నేల బలం పెరిగితే.. పంటలో ఫలితాలు మెరుగు

ముదిగుబ్బ, న్యూస్‌టుడే: వ్యవసాయంలో పెట్టుబడి ఖర్చులు తగ్గించి, అధిక దిగుబడి సాధించేందుకు భూసార పరీక్షలు ఎంతో కీలకం. భూమిలో నత్రజని, భాస్వరం, పొటాష్ వంటి ప్రధాన పోషకాలతోపాటు జింక్, ఐరన్, బోరాన్ వంటి సూక్ష్మపోషకాల లభ్యతను పరీక్షల ద్వారా తెలుసుకోవచ్చు. నేల స్వభావాన్ని బట్టి ఏ పంటలు సాగు చేస్తే ఎక్కువ లాభదాయకంగా ఉంటుందో తెలుస్తుంది. శ్రీసత్యసాయి జిల్లాలో మొత్తం 8వేల మట్టి నమూనాల సేకరణ లక్ష్యం కాగా ఇప్పటి వరకు 5 వేల నమూనాలు సేకరించినట్లు ముదిగుబ్బ వ్యవసాయాధికారి రవీంద్ర తెలిపారు. ఏప్రిల్, మే నెలల్లో సేకరించిన మట్టి నమూనాలను పెనుకొండ, కర్నూలు భూసార పరీక్షా కేంద్రాల్లో ప్రయోగశాలలకు పంపుతున్నామని, త్వరలో భూసార పరీక్ష కార్డులు రైతులకు అందిస్తామని తెలిపారు.

మట్టి నమూనాల సేకరణలో జాగ్రత్తలు..

★ పంట కోత తర్వాత లేదా ఎరువుల వాడకానికి నెల రోజుల ముందు నమూనాలు సేకరించాలి. ★ పొలంలో నలుమూలల 15 నుంచి 30 సెంటీమీటర్ల లోతు వరకు 'వి' ఆకారంలో మట్టిని తీసి బాగా కలపాలి. ★ మిశ్రమం నుంచి సుమారు అర కిలో మట్టిని భూసార పరీక్ష కోసం పంపించాలి. ★ చెట్ల నీడలు, గట్లు, కాలువల పక్కన, ఎరువుల కుప్పలు ఉన్న ప్రాంతాల నుంచి నమూనాలు సేకరించరాదు. ★ ప్రతి రైతు క్రమం తప్పకుండా భూసార పరీక్షలు చేయించుకోవడం ద్వారా భూమి సారం, నాణ్యత పెరిగి దిగుబడులు బాగా పెరుగుతాయి. ★ ఏ పంట అయినా విత్తనం నుంచి పంట పూర్తయ్యే వరకు దాదాపు 17 నుంచి 21 పోషకాలు అవసరం. ఈ పోషకాలన్నీ సహజసిద్ధంగా నేల లోపల ఉంటాయి. ★ నేల పీహెచ్ విలువ, లవణాల శాతం నిర్ధారణ ద్వారా భూమి ఆమ్ల, క్షార స్వభావం, చెడు తీవ్రతను భూసార పరీక్ష ద్వారా గుర్తించవచ్చు. వీటి ఆధారంగా అవసరమైన మేరకే ఎరువుల వాడకం వల్ల అనవసర ఖర్చులు తగ్గి, రైతులకు ఆర్థిక లాభం చేకూరుతుంది.

సమస్య- సమాధానం

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: జిల్లాలో వివిధ రకాల పంటలు సాగు చేసిన రైతులు పంటల సాగులో ఎలాంటి సందేహాలున్నా రెడ్డిపల్లి కేవీకే సస్యరక్షణ శాస్త్రవేత్త కిశోర్‌రెడ్డి నంబరు 94933 44440కు ఫోన్ చేసి తగిన సలహాలు, సూచనలు పొందవచ్చు.



సమస్య: కొత్తిమీర పంటకు మచ్చ తెగులు వ్యాపించింది. దీంతో నాణ్యత దెబ్బతింటోంది. ఈ తెగులును ఎలా నివారించాలి. **- మునిస్వామి (రేకులకుంట)**

సమాధానం: కొత్తిమీర పంటలో మచ్చ తెగులు నివారణకు రైతులు కార్బండిజమ్ ఒక గ్రాము, మాంకోజెట్ 2.5 గ్రాముల చొప్పున లీటరు నీటికి కలిపి పిచికారీ చేస్తే మచ్చ తెగులు అదుపులోకి వస్తుంది.

సమస్య: ప్రభుత్వం పారాక్వాట్ గడ్డి మందు విక్రయాలను నిలుపుదల చేసింది. ప్రత్యామ్నాయంగా ఏ గడ్డిమందు వాడాలి. **- శేఖర్(నీలంపల్లి)**

సమాధానం: పారాక్వాట్ గడ్డి మందుకు ప్రత్యామ్నాయంగా రైతులు గ్లూఫొసినేట్ అమ్మోనియం 13.5 శాతం అనే మందును వాడవచ్చు. 200 లీటర్ల నీటికి ఒక లీటరు మందు కలిపి ఎకరాకు పిచికారీ చేయాలి.

దానిమ్మ కాయలకు తొడుగులతో తెగుళ్ల నివారణ

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: జిల్లాలో రైతులు సాగు చేసిన దానిమ్మ తోటలకు వివిధ రకాల తెగుళ్లు సోకడం వల్ల కాయల నాణ్యత దెబ్బతిని మార్కెట్‌లో ధర పతనం అవుతుందని రెడ్డిపల్లి కేవీకే ప్రధాన శాస్త్రవేత్త మల్లీశ్వరి తెలిపారు. కాయలకు కవర్లు తొడగడం ద్వారా నాణ్యత పెరగడంతోపాటు తెగుళ్లను నివారించవచ్చన్నారు. కవర్లు తొడగటం వల్ల కలిగే ప్రయోజనాలను శాస్త్రవేత్త వివరించారు. ● పల్చని కాగితం కవర్లు ప్రతి దానిమ్మ కాయకు తొడగడం వల్ల పక్షులు, కీటకాలు, వడగళ్ల బారి నుంచి రక్షించుకోవచ్చు. ● కవర్లు గాలి, తేమను మాత్రమే కాయకు పంపుతాయి. కీటకాలను లోపలకు వెళ్లకుండా నివారించడం వల్ల తెగుళ్లు సోకవు. ● కాయలకు పురుగు మందులు పిచికారీ చేసిన తర్వాత కాయల వద్ద ఉన్న చిన్న కొమ్మలు, ముళ్లను తొలగించి కవర్లు తొడిగి దారంతో కట్టాలి. ● ఎండ తీవ్రత తగలకపోవడం వల్ల కాయలు మాడిపోవడం, పగుళ్లు ఏర్పడటం జరగదు. దీంతో కాయలు తాజాగా ఉండి మార్కెట్లో మంచి మద్దతు ధర పలికే అవకాశం ఉంటుంది. ● కవర్లు ఉద్యానశాఖ లేదా అమెజాన్ ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉన్నాయని శాస్త్రవేత్త తెలిపారు.



చట్టపరిధిలో ప్రతి అర్జీకి న్యాయం

పుట్టపర్తి పట్టణం, న్యూస్‌టుడే: జిల్లా పోలీస్ కార్యాలయానికి వచ్చే ఫిర్యాదులకు చట్టపరిధిలో ప్రతి అర్జీకి సత్వర పరిష్కారం చూపాలని జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ పోలీస్ అధికారులను ఆదేశించారు. ఆయన సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి పలువురు కుటుంబ కలహాలు, ఆర్థిక మోసాలు, భూ, ఆస్తి వివాదాలు, సైబర్ నేరాలు తదితరాలపై 92 ఫిర్యాదులను సమర్పించారు. వాటిని స్వీకరించిన ఎస్పీ బాధితులతో మాట్లాడి, సమస్య పరిష్కారాన్ని సంబంధిత అధికారులకు కేటాయించారు. అదనపు ఎస్పీ అంకితా సురానా, డీటీఆర్బీ సీఐ లక్ష్మీకాంత్ రెడ్డి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్న ఎస్పీ సతీష్‌కుమార్

పేరూరు డ్యాంకు వర్షపు నీరు

రామగిరి, న్యూస్‌టుడే: మండల పరిధిలోని ఎం.సి.పల్లి, గరిమేకలపల్లి, తిమ్మాపురం, కొండాపురం, కానుగుల కుంట గ్రామాలతో పాటు కర్ణాటక సరిహద్దు గ్రామాల్లో సోమవారం తెల్లవారుజామున భారీ వర్షం కురియడంతో ఆయా గ్రామాల్లో వంకలు, వాగులు పొంగిపొర్లాయి. పేరూరు డ్యాంకు వర్షపు నీరు వచ్చి చేరడంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఆయకట్టు ప్రెసిడెంట్ లక్ష్మీనారాయణ రెడ్డి, స్థానిక తెదేపా నాయకులు రామ్మూర్తినాయుడు, శ్రీధర్‌నాయుడు తదితరులతో కలసి డ్యాం వద్ద గంగ పూజలు చేశారు. ఎగువన కురిసిన వర్షాలకు రామగిరి చెరువుకు వర్షపు నీరు వచ్చి చేరింది. దాదాపుగా చెరువులోకి 70 శాతం నీరు వచ్చిచేరినట్లు రామగిరి చెరువు ఆయకట్టు రైతులు తెలిపారు.

3న ఎస్సీ కమిషన్ ఛైర్మన్ రాక

పుట్టపర్తి పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల కమిషన్ ఛైర్మన్ కె.ఎస్ జవహర్ 3న శ్రీసత్యసాయి జిల్లాలో పర్యటించనున్నారు. షెడ్యూల్డ్ కులాలకు సంబంధించిన ముఖ్యమైన అంశాలపై సమీక్ష నిర్వహించడానికి ఎస్సీ కమిషన్ ఛైర్మన్‌తో పాటు ఐఏఎస్ అధికారి ఎస్.చిన్నరాముడు, కమిషన్ సభ్యులు బిక్షం మేకల, డాక్టర్ ప్రకంటి గౌతంరాజు, రామాంజినమ్మ, సీతారాం రావడ, డి. బాబు శ్రీపతిలు హాజరై వినతులు స్వీకరించనున్నారు. జిల్లాలోని అన్ని షెడ్యూల్డ్ కుల సంఘ నాయకులు, ప్రజలు తమ సమస్యలను కమిషన్ సభ్యులకు విన్నవించుకోవాలన్నారు. సంబంధిత జిల్లా, మండల స్థాయి అధికారులు అన్ని రికార్డులతో కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ మీటింగ్ హాల్‌లో జరిగే సమావేశానికి హాజరు కావాలని సూచించారు.

ఏడాది పాలనలో డీసీఎంఎస్ లాభాల బాట

తపోవనం (అనంత గ్రామీణం), న్యూస్‌టుడే: జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీని లాభాల దిశగా నడిపిస్తూ, రైతులకు మెరుగైన సేవలు అందిస్తున్నామని ఆ సొసైటీ ఛైర్మన్ నెట్టెం వెంకటేష్ తెలిపారు. డీసీఎంఎస్ ఛైర్మన్‌గా ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా ఆయన సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. అనంతపురం, ధర్మవరంలో ఉన్న వాణిజ్య దుకాణాల నుంచి పాత బకాయిలు వసూలు చేసి సంస్థను నష్టాల నుంచి లాభాల్లోకి తీసుకొచ్చామని వివరించారు. గోదాములు, వాణిజ్య దుకాణాల అద్దెలను ఒప్పంద పత్రాల ప్రకారం పెంచి సొసైటీకి ఆదాయం పెంచామన్నారు. కూటమి ప్రభుత్వం ఆశయాలకు అనుగుణంగా రైతులకు నాణ్యమైన ఎరువులు, పురుగు మందులు సరసమైన ధరలకు విక్రయించామన్నారు. అనంతపురంతోపాటు ఈసారి నూతనంగా కదిరి, ధర్మవరం, మడకశిర ప్రాంతాల్లో కూడా ఎరువుల అమ్మకాలు ప్రారంభించామన్నారు. సొసైటీ స్థలాలు అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకున్నట్లు వివరించారు. దుకాణాల అద్దెలు గతంలో నెలకు రూ. 9.20 లక్షల మాత్రమే చెల్లించేవారు. ప్రస్తుతం నెలకు రూ.11.40 లక్షలుగా వసూలవుతున్నట్లు తెలిపారు. కదిరిలో ఉన్న 4 ఎకరాల స్థలం ఆక్రమణకు గురికాకుండా ప్రహరీలు కూడా నిర్మించామన్నారు. ఏడాది పాలనలో ఎన్నో అభివృద్ధి పనులు చేయడానికి అవకాశం కల్పించిన సీఎం చంద్రబాబు, ఎమ్మెల్యే పరిటాల సునీతలకు కృతజ్ఞతలు తెలిపారు.

సహకార సంఘం నిధుల స్వాహా



సబ్ డివిజనల్ కోఆపరేటివ్ అధికారికి వినతిపత్రం అందజేస్తున్న రైతులు

పుట్టపర్తి పట్టణం, న్యూస్‌టుడే: వడ్డీల పేరుతో రైతుల నుంచి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేసి స్వాహా చేసిన ఘటన వెంగళమ్మచెరువు సహకార సంఘం కార్యాలయంలో చోటు చేసుకుంది. రైతులు తెలిపిన వివరాల మేరకు వెంగళమ్మ చెరువు సొసైటీలో గత 10 సంవత్సరాలుగా రైతుల నుంచి వడ్డీల పేరుతో నకిలీ రసీదులతో సొసైటీలో సీఈవోగా పనిచేసిన వెంకటాద్రి దాదాపు రూ.40లక్షలు వసూలు చేశారన్నారు. 670 మంది రైతులు సభ్యులుగా ఉన్న సొసైటీలో 212 మంది రైతుల నుంచి దాదాపుగా రూ.12 లక్షలు అధికంగా వడ్డీ వసూలు చేసినట్లు విచారణాధికారి ప్రభాకర్ నాయక్ తెలిపారు. ఇంకా 458 రైతుల బిల్లులపై విచారణ జరపాల్సి ఉందని చెప్పారు. రూ.40 లక్షల వరకు రైతుల నుంచి నకిలీ బిల్లులతో అధిక వడ్డీ పేరుతో వసూలు చేశారన్నారు. విచారణానంతరం బాధిత రైతులకు అధికంగా చెల్లించిన నగదును వారి ఖాతాల్లోకి వేస్తామని ప్రభాకర్‌నాయక్ తెలిపారు. రైతులను మోసం చేసిన సీఈవో వెంకటాద్రితో పాటు ఇతర సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని రైతులు శివారెడ్డి, ఆదినారాయణరెడ్డి, దినేష్‌నాయక్, తిరుపాల్‌రెడ్డి, చంద్రశేఖర్ విచారణాధికారికి వినతిపత్రం అందచేశారు.

రూ.84,000 అధిక వడ్డీ వేశారు



వడ్డీ పేరుతో 84,000 వసూలు చేసి నకిలీ బిల్లులు ఇచ్చారు. అమగొండపాల్యానికి చెందిన రైతు చంద్రశేఖర్ నుంచి రూ.20,000 వసూలు చేశారు. సొసైటీ సిబ్బందిపై చర్య తీసుకుని నగదును తిరిగి ఇవ్వాలి.

- దినేష్‌నాయక్, రైతు, నాయనాకోట

ఆలయాల్లో ఏఐ ఆధారిత సేవలకు సమాయత్తం

దేవాదాయశాఖ రాష్ట్ర కమిషనర్ రామచంద్రమోహన్

ఉరవకొండ, న్యూస్‌టుడే: రాష్ట్రంలో భక్తుల సంఖ్య అధికంగా ఉండే ప్రధాన ఆలయాల్లో వారి వరుసలు, రద్దీని క్రమబద్ధీకరించి ముందస్తు జాగ్రత్తల నిమిత్తం ఏఐ ఆధారిత పర్యవేక్షణను అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు దేవాదాయ శాఖ రాష్ట్ర కమిషనర్ రామచంద్రమోహన్ పేర్కొన్నారు. సోమవారం ఉరవకొండ మండలం పెన్నహోబిలం లక్ష్మీనరసింహస్వామి, పట్టణంలోని గవిమఠాన్ని సందర్శించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. కృత్రిమ మేధ ద్వారా ఆలయాల్లో రద్దీని సులభంగా గుర్తించి తగిన విధంగా ఏర్పాట్లు చేసుకోవచ్చన్నారు. ఆలయాల స్థిరాస్తుల ద్వారా ఆదాయం పెంచుకుని, భక్తులకు మెరుగైన సదుపాయాలను కల్పిస్తామన్నారు. రాష్ట్రంలోని 3.54 లక్షల ఎకరాల దేవాదాయ భూమి దస్త్రాల నమోదు ప్రక్రియ కొనసాగుతోందన్నారు. వీటిల్లో ఏవైనా భూ వివరాలు ఆన్‌లైన్‌లో లేకపోతే కలెక్టర్ల దృష్టికి తీసుకెళ్లి తగు చర్యలు తీసుకుంటామన్నారు. మంత్రి పయ్యావుల కేశవ్ సూచనల మేరకు ఇక్కడ గోపురాల ఆధునికీకరణతోపాటు ఇతర అభివృద్ధి పనులు చేపడతామన్నారు. గవిమఠం భూమిలో చేపట్టాల్సిన పనులపై ఆయన సమీక్షించారు. కూరగాయల మార్కెట్ ఏర్పాటుకు స్థలం కేటాయించాలని తెదేపా ప్రతినిధి బృందం విన్నవించగా.. తగు చర్యలు తీసుకోవాలని స్థానిక అధికారులను కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పెన్నహోబిలం ఆలయ ఛైర్మన్ సాగరాజు, ఏఎంసీ ఛైర్మన్ విజయభాస్కర్, పీఏసీఎస్ ఛైర్మన్ కేశవనంద, దేవాదాయ ఉప కమిషనర్ రామాంజనేయులు, జిల్లా ఏసీ మల్లికార్జునప్రసాద్, ఈవో రమేశ్‌బాబు పాల్గొన్నారు.



పెన్నహోబిలం ప్రాంగణం పరిశీలిస్తున్న దేవాదాయశాఖ కమిషనర్ రామచంద్రమోహన్, అధికారులు

కోళ్ల గూటిలో కొండచిలువ

పెనుకొండ, న్యూస్‌టుడే: పట్టణంలోని ఐముక్తేశ్వరాలయం వద్దగల జగదీశ్ ఇంటి ఆవరణలోని కోళ్ల గూటిలోకి 10 అడుగుల కొండచిలువ చొరబడి కోడిని మింగేసి మిన్నకుండిపోయింది. సోమవారం ఉదయాన్నే కోళ్లను బయటకు వదిలేందుకు వెళ్లిన యజమాని భారీ కొండచిలువను చూసి అటవీశాఖ అధికారులకు ఫిర్యాదు చేశాడు. అటవీశాఖ సిబ్బంది అక్కడికి చేరుకుని చాకచక్యంగా పట్టుకుని ఓ సంచిలో తీసుకెళ్లి అటవీప్రాంతంలో వదిలేశారు. ఇల్లు వ్యవసాయ పొలాలకు ఆనుకుని ఉండడంతో గతంలో చిన్నచిన్న పాములు వచ్చాయని, కొండచిలువ రావడం ఇదే మొదటి సారని ఇంటి యజమాని పేర్కొన్నారు.



కొండచిలువను తీసుకెళుతున్న అటవీ సిబ్బంది

(c) eenadu